నువ్వు మరో ఇరవైనాలుగు గంటల్లోగా చనిపోతావని దేవుడు అతనితో చెప్పాడు



# విజయార్కె




కన్నడ అనువాదం

# మిమ్మల్ని మీరు అర్థం చేసుకోండి



ఓడిపోవడం అంటే గెలవకపోవడం కాదు...

ఓడినా తిరిగి గెలుపు కోసం ప్రయత్నించకపోవడం

మిమ్మల్ని మీరు అర్థం చేసుకోకపోవడం

# విషయసూచిక

Index


| | | |
|---|---|---|
| 1. | థింకింగ్ జోన్ | 24 |
| 2. | పర్సనల్ లైఫ్ | 29 |
| 3. | వ్యక్తిత్వాన్ని నిర్మించుకుందాం | 39 |
| 4. | అర్థం చేసుకుందాం రండి! | 46 |
| 5. | ఆలోచించండి | 53 |
| 6. | మనసారా నవ్వండి | 62 |
| 7. | మీ అభిప్రాయాలను ఇతరులపై రుద్దకండి! | 65 |
| 8. | ప్రొఫెషనల్ లైఫ్ | 72 |
| 9. | రూమర్స్ | 77 |
| 10. | పొదుపు కూడా ఆదాయమే | 80 |
| 11. | ఇంటర్వ్యూలు | 86 |
| 12. | ఐటెంటిటీ క్రైసిస్ | 95 |
| 13. | చెప్పుకుంటే సిగ్గుచేటు | 98 |
| 14. | ఆ క్షణమే నా గుండె ఆగిపోవలసింది | 105 |
| 15. | నాతో ఏడడుగులు నడిచిన అతడే.. ఆమెతో... | 107 |
| 16. | 'అడవిలో వెన్నెల' ఎన్నాళ్ళు నేనిలా? | 109 |
| 17. | ఎందరో మహానుభావులు | 115 |
| 18. | షోల్లీ సిక్స్‌టీ | 118 |

# నేపథ్యం

"తనను తాను అర్థం కాని వ్యక్తి ఇతరులను అర్థం చేసుకోలేడు. ఇతరులకు అర్థం కాడు. మిమ్మల్ని మీరు అర్థం చేసుకున్న మరుక్షణం ఈ ప్రపంచమంతా మీకు అర్థమవుతుంది. ఈ ప్రపంచమంతా మిమ్మల్ని అర్థం చేసుకుంటుంది".

పై వాక్యాలు బాగా మరోసారి చదువుకోండి. ఏమైనా కన్‌ఫ్యూజన్ ఉందా? నేను తరుచుగా చాలామంది నుంచి వినే మాట "నన్నెవ్వరూ అర్థం చేసుకోవడం లేదు, నేనెవరికీ అర్థం కాను"

మిమ్మల్ని మీరే అర్థం చేసుకోనప్పుడు, మిమ్మల్ని ఇతరులు ఎలా అర్థం చేసుకుంటారు? ఇతరులకు మీరెలా అర్థమవుతారు? ఇందుకు నేనైనా సరే మినహాయింపు కాదు.

మనవేమిటో, మన శక్తులేమిటో, మన ప్లస్సులేమిటో, మన మైనస్సులేమిటో తెలుసుకోవాలంటే మిమ్మల్ని మీరు అర్థం చేసుకోవాలి. "సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదుట గానీ, రేతిఫైల్ బస్‌స్టాప్ ఎదురుగా గానీ రోజూ కొంత మంది మూగవాళ్ళు (అమ్మాయిలు, అబ్బాయిలుచేరి మాట్లాడుకుంటూ వుంటారు.. సంజ్ఞల ద్వారా) ఎప్పుడూ తొనికిసలాడే ఆత్మవిశ్వాసం, మొహమ్మీద చిరునవ్వు, అదివేగంగా చేతులు తిప్పుతూ, పెదవులు కదులుస్తూ విచిత్రంగా అనిపించే సంజ్ఞలతో మాట్లాడుతుంటే "పాపం మాట్లాడడానికి ఎన్ని తంటాలు పడుతున్నారో అనిపించేది".

రైటర్‌గా నాకున్న క్యూరియాసిటీవల్ల వాళ్ళతో మాట్లాడి, ఇంటర్వ్యూ చేయాలన్నది నా ఆలోచన. వాళ్ళపట్ల నాకు సానుభూతి కూడా వుంది.

కొన్ని రోజులుగా వాళ్ళను అబ్జర్వ్ చేస్తూ, వాళ్ళతో సైగలద్వారా మాట్లాడే ప్రయత్నం చేసాను. కోపాన్ని, ప్రేమను, సెన్సాఫ్ హ్యూమర్‌ని... అన్నింటినీ వ్యక్తీకరించడానికి వాళ్ళకు సైగలే అధారం.

అది ఎంత గొప్ప కమ్యూనికేషనో నాకు తర్వాత అర్థమయింది. "ఓ రోజు సైగల ఆధారంగా వాళ్ళతో మాట్లాడుతూ 'మాట్లాడలేని వాళ్ళ నిస్సహాయత' పట్ల సానుభూతి వ్యక్తం చేశాను".

"మాట్లాడలేకపోతున్నుమనే బాధ మాలో లేదు. మేము మీకన్నా వేగంగా

మాట్లాడగలం. అందంగా మా భావాలను వ్యక్తం చేయగలం... మేమెప్పుడూ నోరుజారే అవకాశం లేదు. అన్నింటికన్నా ముఖ్యంగా ఎంత దూరంగా ఉన్నా మాట్లాడుకోగలం" చెప్పారు వాళ్ళు... వాళ్ళ సంజ్ఞల ద్వారా".

ఆ ఆత్మవిశ్వాసం నన్ను నేను అర్థం చేసుకునేలా చేసింది. వాళ్ళకు సానుభూతిని అందజేయాలని అనుకున్న నేను, ఆ విధంగా వాళ్ళ నుంచి నేను సానుభూతిని పొందవలసి వచ్చింది.

మాట్లాడలేని 'వాళ్ళు, వాళ్ళని ఒకరినొకరు. అర్థం చేసుకున్నారు. చూపులేని అంధులు తడుముకుంటూ నిస్సంకోచంగా నడవగలరు. వినికిడి శక్తిలేని వాళ్ళు పెదవుల కదలిక ద్వారా అర్థం చేసుకోగలరు. తమ నిస్సహాయతలను ఆ విధంగా జయించగలుగుతున్నారు. మరి మనం?

***

ఆంజనేయుడి బలం ఇతరులు చెప్పే వరకు తెలియదు. అతడి శక్తి సామార్థ్యాలు ఇతరులు చెప్పగానే సముద్రాన్ని అవలీలగా దాటగలిగాడు. సమస్యలు - వైఫల్యాలు అనే సముద్రాలను అవలీలగా దాటడానికి మీ శక్తి యుక్తులేమిటో మీకు తెలియదు. మీ గురించి ఇతరులు చెప్పే అవకాశం లేదు. మిమ్మల్ని మీరే తెలుసుకోవాలనే చెబుతుంది ఈ పుస్తకం.

మిమ్మల్ని మీరు అర్థం చేసుకున్న మరుక్షణం... మీరేదైనా సాధించగలరు.

పదిహేడేళ్ళ వయసులో మా నాన్న చనిపోయినప్పుడు పన్నెండోరోజు నుంచి ఏం చేయాలా అని ఆలోచిస్తూ వుండిపోయినప్పుడు ఒక ఆలోచన వచ్చింది. ఆ రోజుల్లో లెక్కల్లో జనరల్, కాంపోజిట్ మాథ్స్ అంటూ వుండేవి. కాంపోజిట్ చెప్పడానికి ట్యూటర్లు దొరికెవాళ్ళు కాదు. అప్పటికి టెన్త్ మాత్రమే అతి కష్టమ్మీద పాసైన నేను టెన్త్ లెక్కల గైడ్ కొనుక్కుని రాత్రిళ్ళు నేను ప్రాక్టీసు చేస్తూ ఉదయం ట్యూషన్ చెప్పేవాడిని. 'నేను చెప్పే చాప్టర్ల నుంచి మాత్రమే డౌట్స్ అడగాలన్న కండీషన్'.స్టూడెంట్స్‌కు పెట్టేవాడిని. (మిగితా చాప్టర్స్ నేనింకా చూసుకోకపోవడంవల్ల, నాకే తెలియక పోవడం వల్ల) అలా రెండు మూడేళ్ళ నేను నేర్చుకుంటూ వాళ్ళకు చెప్పవల్సి వచ్చింది. మిగితా సబ్జెక్ట్స్ విషయంలో కూడా!

చీకటిని తిడుతూ కూచోవడం వేరు.

చీకటిలో దీపం వెలిగించే ప్రయత్నం చేయడం వేరు.

చీకటికి అలవాటు పడుతూ, చీకటిలోనే వెలుతురు సృష్టించుకోవడం వేరు.

రెంబవది వీలనవప్పుడు మూడో పని అయినా చేయాలి. ఆ క్షణం నేను చేసిన పని అదే! ఈ పుస్తకం ద్వారా నేను చెప్పాలనుకున్న విషయం అదే!

***

వ్యక్తిగత విషయాల్లో, వృత్తిపరమైన విషయాల్లో, దాంపత్య సంబంధ విషయాల్లో మనం సంపూర్ణమైన సంతృప్తిని అనుభవించాలంటే "మనల్ని మనం అర్థం చేసుకోవాలి".

యాభైఏళ్ళ క్రితమే హిలరీ, నార్కేలు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన వాళ్ళలో అరవై అయిదేళ్ళ వృద్ధుడు, అంధుడు, పదహారేళ్ళ యువకుడూ వున్నారు. మహిళలూ ఉన్నారు. ఆక్సిజన్ సిలిండర్లు లేకుండా  ఎవరెస్ట్ శిఖరం ఎక్కిన వాళ్ళూఉన్నారు. ఇదంతా ఎలా సాధ్యమైంది? వాళ్ళేమిటో వాళ్ళకు తెలుసు కాబట్టి... తమ శక్తియుక్తులను, అత్మవిశ్వాసాన్ని అర్థం చేసుకున్నారు కాబట్టి.

మితిమీరిన జాత్యాహంకారంతో యూదులపై ద్వేషంతో లక్షలాది మందిని సామూహిక హత్యచేసి, తన దేశాన్నే ఆయుధంగా మార్చి ప్రపంచంమీదికి దండెత్తిన నాజీ నేత, నియంత అడాల్ఫ్ హిట్లర్, తనను తాను అర్థం చేసుకోగలిగితే, తన శక్తియుక్తులను, తన వాగ్ధాటి, తన సామర్థ్యాన్ని లక్ష్యసాదనకు ఉపయోగిస్తే జర్మనీ ఒక బలమైన శక్తిగా రూపు దిద్దుకొనేది. చరిత్రలో గొప్పడిగా మిగిలిపోయేవాడు హిట్లర్.

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సాహితీవేత్త లియోటాల్‌స్టాయ్‌ని ప్రపంచమంతా గుర్తించినా అతని భార్య గుర్తించలేదు. తన మాటలతో శాడిస్టిక్ ప్రవర్తనతో బాధపెట్టి, చివరికి తన కారణంగా భర్త మరణించాడని విలపించడంవల్ల ఉ పయోగం ఏమిటి?

తన భర్తను అర్థం చేసుకుని వున్నా, తనను తానైనా అర్థం చేసుకున్న ఓ గొప్ప వ్యక్తికి గొప్ప భార్యగా చరిత్రలో నిలిచిపోయి వుండేది. మిల్టన్, అబ్రహం లింకన్ లాంటి గొప్ప వ్యక్తులవేనుక వుండే భార్యలు భర్తలను అర్థం చేసుకోకపోవడం వల్ల.... చరిత్రలో మరో విధంగా గుర్తుండిపోయారు.

అమితాబ్ అరవయ్యో జన్మదినోత్సవానికి జయాబచ్చన్(అమితాబ్ భార్య)

# ఇంటర్వ్యూలు:

మనకో గమ్యం వుంటుంది. ఆ గమ్యానికి చేరడానికి ఓ దారి వుంటుంది. ఆ దారి మూసుకుపోతే.. మరేదారి కనిపించకపోతే... మరో దారిని కనిపెట్టాలి. మన గమ్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలి.

రచన నా వృత్తి. నా గమ్యం. రచయితగా లభించే పాపులార్టీ, డబ్బు నాక్కావాలి. అయితే అది కథల్లో, సినిమాల్లో కనిపించేంత సులువైన విషయం కాదు. అలా అని అసాధ్యమూ కాదు. కానీ అందుకు తగ్గ నేపథ్యం... కృషి... సహనం... అహరహం తపించే తపనా వుండాలి. ఏ పత్రికాఫీసుకోవెళ్ళిపోయి "నేను అద్భుతంగా రాయగలను" అంటే ఏ పత్రికా వెంటనే సాదరంగా ఆహ్వానించి రెడ్ కార్పెట్ పరిచేందుకు సిద్ధంగా వుండదు. మనం రాసే ప్రతీదీ మనకు అద్భుతంగానే అనిపించవచ్చు. అది అద్భుతంగా అనిపించవలసింది పత్రికలకు. అందుకు మన వైపునుంచి కృషి కావాలి. మనం ఎంచుకునే వృత్తి ఏదైనా ఆ వృత్తిపట్ల పూర్తి నిబద్ధత అవసరం. చేసే పని ఏదైనా తపస్సులా చేయాలి.

యండమూరి వీరేంద్రనాథ్ పాపులర్ నవలా రచయితగా, పుస్తకాల రచయితగా కూడా నెంబర్ వన్ పొజిషన్‌లో వుండటానికి కారణం అదే.

అక్షరాలు నా ప్రాణం. రచయిత అవ్వాలన్నది నా ప్రగాఢ వాంఛ. అది నా వృత్తి... నా గమ్మం... అయితే ఆ గమ్యాన్ని చేను చేరుకునే ప్రయత్నంలో ట్యూటర్‌గా, టీచర్‌గా కూడా పని చేసాను. రచయితగా నిలదొక్కుకోవాలంటే ముందు నేను ఆర్థికంగా నిలబడాలి. అందుక నేను వివిధ అవతారాలా ఎత్తవలసి వచ్చింది.

ఆ ప్రయత్నంలో జర్నలిస్టునయ్యాను. సినిమా జర్నలిస్టుగా, కాలమిస్టుగా, క్రైమ్ రిపోర్టర్‌గా, ఇలా జర్నలిజం నాలోని రచయితకు ఊపిరిపోసింది. జర్నలిజంలో సినిమా జర్నలిజం వేరు. ఇంటర్వ్యూలు చేయడం వేరు. ప్రెస్‌మీట్‌ల కవరేజీలు వేరు. వాటిని సరి చూసుకోవడం జర్నలిస్టు బాధ్యత. రచయితగా వుండే స్వేచ్ఛ వేరు. జర్నలిస్టు అనుసరించాల్సిన పద్ధతి వేరు. చిన్న విషయాన్ని పెద్దది చేసి, నాటకీయత జోడించి పాఠకులను ఊహా ప్రపంచంలోకి తీసుకువెళ్ళే భ్రమాత్మక సాహిత్యం కమర్షియల్ రచన.

కానీ జర్నలిజం... కొండను కూడా అద్దంలో చూపించే ప్రయత్నం. వాస్తవాలు వక్రీకరించకుండా, నాటకీయత లేకుండా వాస్తవాన్ని క్లుప్తంగా, వివరణాత్మకంగా చెప్పాలి. అందుకు తగ్గనైపుణ్యాన్ని, ప్రత్యేక శైలిని వివరాలను ప్రోది చేసుకోవాలి. ఈ ఇంటర్వ్యూలు అన్న అధ్యాయంలో నేను చేసిన కొన్ని విభిన్నమైన ఇంటర్వ్యూల గురించి వివరిస్తాను.

ఇది జర్నలిస్ట్‌గా నా నైపుణ్యాన్ని చూపించుకునే ప్రయత్నం కాదు. నాలోని రచయితను బ్రతికించుకునే ప్రయత్నంలో ఆర్థికంగా, నేను నిలదొక్కుకోవడానికి చేసిన ప్రయత్నం.

నన్ను నేను అర్థం చేసుకోగలిగాను. నా గమ్యానికి చేరుకునే ప్రయత్నంలో ఓ దారి మూసుకు పోవడంతో మరో దారి కనుక్కున్నాను. ఆ దారిని అలానే వదిలి వెళ్ళకుండా చదును చేసి చక్కని దారి ఏర్పాటు చేసుకొని ఆ దారిలో వెళ్ళాను. నేను చేసే పనిలో ఏకాగ్రతను సంధించాను. తపస్సును కొనసాగించాను. అందుకు నేను చేసిన కృషి, నేపథ్యం ఇది.

మనం చేసే ఏ పని అయినా సంపూర్ణంగా, సంతృప్తిగా వుండాలి. మనం చేసే పనిలో తృప్తిని వెతుక్కోవాలి. ఇక ఇంటర్వ్యూల్లోకి వెళ్దాం.

## కవరు పేజీ స్టోరీ:

నన్ను యిబ్బందికి గురిచేసిన కవరుపేజీ స్టోరీ ఇది. పదమూడేళ్ళ క్రితం హైదరాబాద్ వచ్చిన కొత్తల్లో రైటర్‌గా వెంటనే నా రచనలు ప్రచురించి పారితోషికం అందించే పత్రికలు లేవు. దానికి సమయం పడుతుంది. అందుకే నేను నాలోని జర్నలిస్టును ఆశ్రయించాను.

ఆంధ్రభూమి కార్యాలయానికి వెళ్ళాను. అప్పటి ఆ పత్రిక సంపాదకులు కనకాంబర రాజు గారిని కలిసాను. అప్పట్లో ఆంధ్రభూమి డైలీ సండే మేగజైన్‌కు, వీక్లీ, మంత్లీలకు ఆయనే ఎడిటర్.

ఇంటర్వ్యూకు, స్పెషల్ స్టోరిస్‌కు వెంటనే డబ్బులు యిస్తారు. కాబట్టి నేను వాటిని ప్రిఫర్ చేస్తూ అదే విషయం ఆయనకు చెప్పాను. మెహిందీలో ఉన్న వేశ్యల గురించి కవరుపేజీ స్టోరీ కావాలన్నారు.

అలాంటి ఇంటర్వ్యూలు చాలా కష్టం. అందులో మెహిందీ అంటే.. ఇంచు మించు బాంబేలోని రడ్‌లైట్ ఏరియా లాంటిది. అప్పట్లో ఆ మెహిందీలో

**బాబూ వికాస్:**

ఫిక్షన్ రాయడం వేరు. వాస్తవాన్ని ఇన్‌వెస్టిగేటివ్ సీరియల్‌గా రాయడం వేరు. అలాంటి తొలి అనుభవం "బాబూ.. వికాస్... ద్వారా కలిగింది. మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు జి. వెంకటస్వామి మనవడు వికాస్‌ని కిడ్నాప్ చేసారు. అతని జాడ ఇంతవరవూ తెలియరాదు.

31-3-1990నాడు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి నీలంరంగు మారుతీ కారులో అపహరించుకు పోయారు. అప్పుడతని వయస్సు పది సంవత్సరాలు. పెద్ద సంచలనం సృష్టించింది ఆ కిడ్నాప్.

నాకెందుకో ఆ కిడ్నాప్ స్టోరీని రాయాలన్న బలమైన ఆలోచన కలిగింది. దానిక్కారణం. ఒకబ్బాయి గంటసేపు కనిపంచక పోతేనే తల్లడిల్లిపోతారు. అలాంటప్పుడు అసలు ఉన్నాడో... లేడో... ఏమయ్యాడో... తెలియకుండా కిడ్నాప్‌కు గురైతే, ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం. అసలేం జరిగిందో పాఠకులకు తెలియజేయాలి. అది చదివి కొందరైనా స్పందించాలి. ఇందులో రైటర్‌గా నా స్వార్థం కూడా వుండి వుండొచ్చు. కానీ నా పర్సనల్ ఫీలింగ్ మాత్రం కిడ్నాప్ కథ వెనుక వ్యథ పాఠకులకు తెలియాలి.

కనకాంబర రాజు గారితో ఈ ప్రపోజల్ చెప్పాను. వెంటనే ఇన్‌వెస్టిగేటివ్ సీరియల్‌ని ప్రారంభించమని చెప్పారు. అప్పటికప్పుడు ఒక ప్రకటన తయారు చేసారు. ఆయన స్వదస్తూరితో అలా ఆంధ్రభూమిలో ఆ సీరియల్ తాలూకు ప్రకటన వచ్చింది. అక్కడి నుంచే నా పని మొదలైంది. మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి గారిని, వాళ్ళబ్బాయిని (వికాస్ తండ్రి), తల్లిని, బంధువులను, ఆప్తులను, స్కూల్ యాచమాన్యాన్ని కలుసుకున్నాను.

మనిష్టమైన పాత్రలతో నడిపించే ఫిక్షన్ కాదు. ఈ నేపథ్యంతో కొందరు పోలీసు అధికారులకు కూడా కలుసుకున్నాను. వాస్తవాన్ని, దాని వెనుక ఉన్న విషయాన్ని, కిడ్నాప్‌కు గురైన అబ్బాయి తాలూకు ఆప్తుల వేదనలను తెలియజేయాలి. నేను ఎక్కువ స్ట్రెయిన్ ఫీలై, రాసిన ఇన్‌వెస్టిగేషన్ సీరియల్ ఇది. సీరియల్ వస్తోన్నంత కాలమూ ఊహించనంత రెస్పాన్స్. నకిలీ వికాస్‌ల గురించి కూడా ఇన్ఫర్మేషన్ సేకరించాను.

పదివారాలపాటు సీరియల్‌గా వచ్చిన ఈ ఇన్‌వెస్టిగేషన్ స్టోరీ నాకు హార్థిక

సంతృప్తిని మిగిల్చి, ఆర్థిక నష్టాన్ని కలిగించింది. అయినా ఆ విషయంలో నేను ఫీలవ్వలేదు. నేను ప్రిపేర్రై, వ్యక్తిగతమైన సంతృప్తి కోసం రాసిన సీరియల్ కాబట్టి.

## ఎస్.పి. మీనా ఇంటర్వ్యూ:

హారిక పత్రిక కోసం చేసిన ఇంటర్వ్యూ ఇది. అప్పటికే (1990 ప్రాంతంలో) ఎస్.పి. మీనా నక్సల్స్ హిట్‌లిస్ట్‌లో వున్నట్టు సమాచారం. ఎస్.పి. మీనా హయాంలో జరిగిన పన్నెండు ఎన్‌కౌంటర్లల్లో మొత్తం ఇరవై ఆరు మంది చనిపోయారు. అందులో ఓ స్త్రీ, ఇద్దరు కానిస్టేబుళ్ళు వున్నారు.

వార్‌కు, ఎస్.పి. మీనాకు మధ్య వార్ కొనసాగుతోంది. ఈ ఇంటర్వ్యూయ చేయడానికి నేను చాలా కష్టపడవలసి వచ్చింది. మిగతా ఇంటర్వ్యూలకు దీనికి చాలా తేడా వుంది. వార్ గురించి పూర్తి అవగాహన వుండాలి. పోలీసుల చర్యలు, ఎప్పుడెప్పుడు ఎన్‌కౌంటర్ జరిగింది. అందులో ఎవరి ప్రమేయం ఏ మేరకు వుంది? అన్న విషయాలు నిర్థారించుకోవాలి. ఏ ఒక్కర్నీ డిఫెండ్ చేయకుండా, వాస్తవాలను ప్రశ్నలద్వారా రాబట్టాలి.

నిజామాబాద్‌కు ప్యాసింజర్ రైలులో వెళ్ళాను. ఇంటర్వ్యూ కొనసాగుతున్నంత సేపూ గన్‌మెన్లు ఎలర్ట్‌గా వున్నారు. టేబుల్‌మీద రివాల్వర్... ఆ వాతావరణంలో జరిగిన ఇంటర్వ్యూ. నక్సల్స్ చర్యలను ఘాటుగా విమర్శించారు మీనా! ఆ ఇంటర్వ్యూ సంచలనం సృష్టించింది. అయితే నాణానికి ఒక వైపులా వుండకుండా పోలీసుల చర్యల గురించి, వాళ్ళ విధానాల గురించి పౌరహక్కుల సంఘం నాయకులు, ప్రముఖ న్యాయవాది కన్నాభిరాన్ గారిని కూడా ఇంటర్వ్యూ చేయడం జరిగింది కానీ ఆ సంచిక మార్కెట్‌లోకి రాకముందే ఆ పత్రిక ఆగిపోయింది.

### సృష్టి విచిత్రానికి సర్జరీ

ప్రపంచంలో అతిపొడవైన ముగ్గురిలో మూడవ వాడైన గట్టయ్య తెలంగాణకు చెందినవాడు. అతడ్ని ఇంటర్వ్యూ చేయడానికి హాస్పిటల్ గోడలు దూకవలసి వచ్చింది. అతనికి సర్జరీ జరగకపోతే అతని ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి వచ్చి వుండేది. ప్రముఖ న్యూరో సర్జన్ పి. కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఐదు గంటలపాటు ఈ శస్త్రచికిత్స జరిగింది.

సెక్యూరిటీ వాళ్ళు ఐడెంటిటీ కార్డు లేదన్న కారణంతో లోపలికి వదల్లేదు.

## బోర్... బోర్

'బోర్'ని తరిమేయాలంటే... అబ్బ బోర్ కొడుతుంది. అవే మాట నేను తరుచూ చాలా మంది నుంచి వింటూ వుంటాను. బోర్ అంటే ఏమిటి? మనకు మనం చేసే పనిపట్ల ఆసక్తి లేకపోవడం.. మీకిష్టమైన సినిమా చూడ్డం, క్రికెట్ అడ్డం, సినిమాలకు వెళ్ళడం... బోర్ కొడతాయా? మీ దృష్టిలో అవన్నీ రిలాక్సేషన్ పాయింట్లు. పని కూడా ఓ రిలాక్సేషన్ అనుకోండి. పనిలో ఆనందాన్ని వెతుక్కోండి. నేను రాస్తూ ఆనందాన్ని పొందుతాను. రాత్రి నుంచి ఉదయం వరకూ రాస్తూ వున్నా బోర్ కొట్టదు. కారణం పనిలో నేను ఆనందాన్ని వెతుక్కోవడమే. పనిలో ఆనందాన్ని వెతుక్కోండి. బోర్ మీ దరికి రాదు.

# ఐడెంటిటీ క్రైసిస్

మనల్ని పదిమంది గుర్తించాలనే తపన వుండడమే ఐడెంటిటిఅ క్రైసిస్. రాజకీయ నాయకులకు ఇలాంటి గుర్తింలు అవసరం. సినిమా నటులు, రచయితలు, కళాకారులకు ఇలాంటి ఐడెంటిటీ క్రైసిస్ వుంటుంది. కొందరు దీనికి మినహాయింలు కావచ్చు.

ఇది మామూలు వాళ్ళల్లో కూడా వుంటుంది. వ్యాపారపరమైన రంగంలో వున్న వాళ్ళకు ఈ ఐడెంటిటఅ క్రైసిస్ ఉపమోగపడుతుంది. ఒక నటుడికి లభించే గుర్తింపు, అతనికి వృత్తి పరంగా ప్లస్సవుతుంది. పదిమందిలో గుర్తించబడే వ్యక్తి. తన వ్యాపారాన్ని బాగా విస్తరించుకోగలడు.

కాలేజీ అమ్మాయిలు తమని గుర్తించాలని, చిత్రవిచిత్రమై బట్టలతో, బైక్‌లతో స్టయిల్‌గా కనిపించే ప్రయత్నం చేసే అబ్బాయిలకూ ఈ ఐడెంటిటీ క్రైసిస్ వుంటుంది. వాళ్ళ పర్సన్ వేరు. నలుగురిలో గుర్తించబడాలని అనుకోవడం వేరు.

కొందరు తరుచూ సన్మానితుల లిస్టులో వుంటూ వుంటారు. వారికి ప్రతిభాపరమైన ఎటువంటి అర్హత వుండదు. కానీ నటుగురిలో గుర్తించబడాలి. దానికి ఏకైక మార్గం సన్మాన సంస్థలే. సదరు సన్మాన సంస్థలు నోరు తిరుగని, శబ్ధరత్నాకరంలో వున్న సంస్కృత పదాలను కలిపి, పెద్ద పెద్ద బిరుదులు యిచ్చేసస్తూవుంటాయి. మీకు సన్మానానికి ఇంత... దండలకింత... ఫోటోలకింత... అని విడివిడిగా ధరలు నిర్ణయిస్తారు.

## ఇక కథలోకి వెళ్ళండి....

### ఆమె తిరగబడితే...?

ఏడుస్తూ వచ్చింది త్రివేణి.

మా ఎదురింటి అమ్మాయి. పెళ్ళయి ఆర్నెట్టు కూడా కాలేదు. నాకు రచయిత అని పేరుండడం వల్ల తరచు వచ్చి, తనకున్న సాహితీ అభిలాషను వెళ్ళబోసుకుంటూ పుస్తకాలు అడిగి తీసుకెళుతుంది. ఆ చనువు ఉంది అమ్మాయికి.

"ఏంటి అయోమయంగా అడిగాను. ఇంకా పూర్తిగా తెల్లవారనే లేదు. రాసుకుంటున్న స్క్రిప్టును పక్కనపెట్టి అడిగాను. "ఆయన... ఆయన కొట్టాడు" చెప్పింది ఏడుస్తూ అమాయకంగా. స్కూల్లో మాస్టారు కొడితే ఏడుస్తూ ఇంటికొచ్చి పెద్దలతో చెప్పినట్టు!

"ఏమయిందివేణీ..." కూచోమని చెప్పి ఆమె స్థిమితపడ్డాక అడిగాను.

"రాత్రి తాగివచ్చారు. పొద్దునే అడిగాను. నన్ను అడుగుతావా? అంటూ కొట్టారు. చూడండి. నా చెంప ఎలా ఎర్రబడిందో? అమాయవంగా చెంప చూపిస్తూ అంది.

నిజమే, ఆమె లేత చెంపమీద అయిదు వేళ్ళు... నేను ఏదో చెప్పబోయెంతలో "ఆయన బాత్రూంకు వెళ్ళగానే ఇలా వచ్చాను. వెళ్తాను" అంటూ లేచి పరుగున వెళ్ళిపోయింది.

ఆ అమ్మాయి మనస్తత్వం విచిత్రంగా అనిపించింది. ఇంకా చిన్నపిల్ల మనస్తత్వం పోలేదు. అయితే ఆమెపట్ల నా అంచనా తప్పని తర్వాతెల్సింది.

ఆ మధ్యాహ్నం వచ్చింది. ఆమె భర్త ఆఫీసుకు వెళ్ళాక. మొహమంతా దిగులు ప్రస్ఫుటమవుతోంది. "కాఫీ తాగుతావా?" అడిగాను ఫ్లాస్కులో కాఫీ కప్పులోఇక ఒంపుతూ.

"ఆకలేస్తోంది. అన్నం కూడా తెన్లేదు" అంది చిన్న పిల్లలా. నా మనసు చివుక్కుమంది. బిస్కట్స్ తిని, కాఫీ తాగాక "నా కథ రాయకూడదూ" అంది హఠాత్తుగా.

"ఏం రాయాలి? నవ్వుతూ అడిగాను.

"సిన్సియర్‌గా చెప్పడం మొదలెట్టింది"

నా పెళ్ళయి ఆర్నెటు అయింది. మొదటి నెల రోజులు ప్రేమగానే ఉన్నారు. తార్వాత్తర్వాత ఇంటికి ఆలస్యంగా రావడం మొదలెట్టాడు. నా ఒంటిమీర ఉన్న మా పుట్టింటివాళ్ళు పెట్టిన బంగారమంతా తీసేసుకున్నాడు. మూడు నెలల నుంచి రోజూ తాగి ఇంటికొస్తున్నాడు. నన్ను దగ్గరికి తీసుకోవడం కూడా మనేశాడు. (ఈ మాటలు అచెబుతున్నప్పుడు ఆమె మొహంలో సిగ్గు, బాధ స్పష్టంగా కనిపించాయి) ఇవ్వాళ ఉదయం ఆయన విడిచిన ఫ్యాంటులో ఓ అమ్మాయి ఫోటో కనిపించింది. ఎవరా అమ్మాయి అని అడిగితే సిగ్గు లేకుండా నీకొక సవితి అన్నాడు. ఆ అమ్మాయి మోజులో... త్రివేణి ఏడుస్తోంది.

"నేను కథ రాస్తే చదివి నీ భర్త మాతాడంటావా? చదివేవాళ్ళ చదివి ఆలోచిస్తారనే నమ్మకమే లేదు. చదివి ఓ నిట్టూర్పు విడిచి ఉన్న సంఘటన వదిలేస్తారు. ఆ రచయిత బాగా రావాడు... అని చెప్పుకుంటారు. చదివి పరివర్తన చెందే వాళ్ళు ఎంతమంది ఉంటారు? నేను నీ కథ రాయడంవల్ల నీకు ఉపయోగం ఉంటుందంటే రాస్తాను. అయితే ఇది నీ కథే కాదు. చాలామంది అమ్మాయిల వెత... అన్నాను. ఆమె ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయింది. మూడ్నాలుగురోజులు కనిపించలేదు. ఆరోజే ఆమె చెప్పిన సంఘటనలకు మెలోడ్రామా కలిపి "ఆమె తిరగబడితే..." పేరుతో ఓ కథగా రాసి ముగింపుగా ఆమె తిరగబడ్డట్టు రాసేను. ఓ దినపత్రికలో రోజూ వచ్చే మహిళా శీర్షికకు పంపాను.

***

వారం రోజులు గడిచాయి. నేన్రాసిన 'ఆమె తిరగబడితే' కథ అచ్చయింది. త్రివేణి చూపిద్దామనుకున్నాను. కనీసం ఆమె మొహంలో సంతోషమైనా తాండవిస్తుందేమో... కాని త్రివేణి రాలేదు.

ఇది జరిగిన మరనాడు త్రివేణి ఇంట్లో నుంచి అరుపులు... త్రివేణీ గొంతు పెద్దగా వినిపిస్తోంది. బయటకు వచ్చాను. త్రివేణి భర్త కాలర్ పుచ్చుకొని ఇంటి ముందుకు లాగింది.

"కట్టుకున్న భార్యను వదిలేసి మరో అమ్మాయితో తిరుగుతావా? నేను నీలా మరో అబ్బాయితో తిరిగితే... మర్యాదగా నా కట్నం డబ్బులు, నేను కోల్పోయి కన్యత్వం తిరిగి ఇచ్చేయ్. లేకపోతే బుద్ధిగా ఇంట్లో నాకు మాత్రమే భర్తగా ఉండు" అంటూ హుంకరించింది. అంతేకాదు. ఉమెన్స్ ప్రొటెక్షన్

# వోన్లీ సిక్స్టీ

1. పిల్లలతో మీ ప్రవర్తన సున్నితంగా ఉండాలి. ఒకరిని ప్రశంసిస్తూ, మరొకరిని విమర్శించరాదు.
2. పిల్లల్లోని సృజనాత్మకత గుర్తించండి. వారికే విషయంలో ఆసక్తి వుందో, ఆ విషయంలోనే వాళ్ళని నిష్ణాతులను చేసి తీర్చిదిద్దండి.
3. చదువుతప్ప మరేదీ ముఖ్యం కాదంటూ వాళ్ళ వినోద సమయాన్ని కుదించకండి.
4. ఇంటిని ఆనందమయంగా తీర్చిదిద్దుకునే బాధ్యత దంపతులిద్దరిదీ. ఒకరు ఆర్థికపరమైన బాధ్యతను స్వీకరిస్తే, మరొకరు గృహబాధ్యతలను స్వీకరించండి.
5. ఇంటినే కాదు మనస్సునూ పరిశుభ్రంగా వుంచుకోండి.
6. ఖాళీ సమయాలను రూమర్స్ కోసమో, ఇతరుల గురించి నెఇటివ్‌గా చెప్పుకోవడం కోసమో వెచ్చించకండి. ఆసమయాన్ని ప్రయోజనాత్మకంగా తీర్చిదిద్దుకోండి.
7. మొత్తం సమయాన్ని టీవీకి, పత్రికలకు, నవలలకు (ఉంటే రేడియోకు) గేమ్స్‌కు (చెస్, క్యారమ్స్ లాంటివి) సమయాన్ని పంచండి. బోర్ ఉండదు. సృజనాత్మకత పెరుగుతుంది.
8. ఓ టీవీ సిరియల్ చూస్తే ఊర్కే చూసి ఊర్కోకుండా ఓ నోట్‌బుక్‌లో ఆ సీరియల్‌లో మీకు నచ్చిన అంశం ఏమిటి?, నచ్చనిది ఏమిటి? ఎక్కడ బోర్ కొట్టింది? ఎందుకు బోర్ కొట్టింది? లాంటి విషయాలను పాయింట్స్ వారీగా నోట్ చేసుకోండి. వీలైతే ఆ అభిప్రాయాన్ని పత్రికలకో, టీవీ ఛానెల్ వాళ్ళకో తెలియజేయండి.
9. ఎప్పుడూ ఒకే ఛానెల్ కాకుండా తరచూ ఛానెల్స్ మారుస్తు ఉండండి. ఒక్కోసారి మంచి మంచి ప్రోగ్రామ్స్ మిస్సయ్యే అవకాశం 'మిస్' కాకుండా వుంటుంది.
10. ఇతర భాషల ఛానెల్స్ కూడా చూడండి. తమిళ, కన్నడ, మళయాళం,

హిందీ, ఇంగ్లీష్... వీటివల్ల ఆ భాష కొంత అర్ధమవుతుంది.

11. హిందీ, ఇంగ్లీష్ ఛానెల్స్ రోజూ ఓ అరగంటైనా చూడండి. ముఖ్యంగా న్యూస్ విషయంలో... భాష మీద పట్టు వస్తుంది. అర్ధమవుతూ వుంటుంది.
12. ఎప్పుడూ వీలైనా సాయంత్రాలు కుటుంబంతో కలిసి బయటకు వెళ్ళండి.
13. గొడవ జరిగినప్పుడు ఎవరో ఆ రాత్రి 'సారీ' చెప్పండి. (తప్పు మీది కాకపోయినా సరే) దీనితో అవతలి వ్యక్తి ఆలోచనలో పడతారు. మరోసారి గొడవలోకి దిగరు.
14. అద్భుతకరమైన విషయాలపై ఆలోచన ముఖ్యం. ఎప్పటికప్పు ప్లానింగ్‌లో ఉండాలి. టీ, సిగరెట్, సినియాలు లాంటివి కొద్దిగా తగ్గించుకోవచ్చు.
15. రచనలమీద ఆసక్తి వుంటే ఖాళీసమయాల్లో మంచి మంచి పుస్తకాలను చదవండి. ఇప్పుడొస్తున్న రచనలను పరిశీలించి ఖాళీ సమయాలను రచనలకు ఉపయోగించండి. మీకు ఆర్ధికంగా కూడా బావుంటుంది.
16. జీవిత భాగస్వామి అంటే కేవలం 'బెడ్‌పార్టనర్'అని మాత్రమే అనుకోకండి. లైఫ్ పార్టనర్ అనే విషయాన్ని విస్మరించకండి.
17. పడగ్గదిలో.. రాత్రివేళ ఆర్ధిక సమస్యల గురించి ఎటువంటి పరిస్థితుల్లోనూ చర్చించకండి.
18. రోజుకో జోక్ ఎవరో చెప్పుకునే ఒప్పందం పెట్టుకోండి. మీరు విన్న లేదా చదివిన జోక్స్ రోజుకొకటి చెప్పుకోండి.
19. రాత్రివేళ రొమాంటిక్ స్టోరీస్, విషయాలు చర్చించుకోండి.
20. మీ భార్యకు పువ్వులకోసం ఖర్చు పెట్టడం 'ఖర్చు'గా బావించకండి. ఏ రోజూ వాటిని మిస్ చేయకండి. పూలపై మీరు చేసే 'చిన్న ఖర్చు' పెద్ద భావాన్ని మీ శ్రీమతి గుండెలో పదిలపరుస్తుంది.
21. మీలో చాలామందికి సూర్యోదయ దృశ్యం తెలియదు. కనీసం వారంలో కొన్ని రోజులై పొద్దునే లేచి సూర్యోదయ దృశ్యాన్ని చూడండి. మిమ్మల్ని ఆ రోజంతా ఆహ్లాద వంతం చేస్తుంది.
22. ఈ రోజు మీరు ఏ ఏ పనులకు ఎంత సమయాన్ని ఖర్చు చేసారో, అందులో ఎంత సమయం వృధా చేసారో రాసుకోండి. మరుసటి రోజూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mimmalni+Meeru+Artham+Chesukondi**

* * *